క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్‌ఫెక్షన్, మూత్ర సమస్యలు, తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ఫ్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి. హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపురం : మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో రెండో శనివారంను పురస్కరించుకుని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ చాంద్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలన్నారు.

‘వై ఏపీ నీడ్స్ జగన్’ షెడ్యూలు విడుదల

ఎర్రగుంట్ల : వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంను మండల పరిధిలోని ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించుటకు షెడ్యూల్లును సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ రంతుల్లయ్య శుక్రవారం తెలిపారు. 14వ తేదీన కలమల్ల–2, 15న కలమల్ల–1, 16న ఇల్లూరు, 17న హనుమనగుత్తి, 20న చిర్రాజుపల్లి, 21న చిన్నదండ్లూరు, 22న చిలంకూరు–2, 23న చిలంకూరు–1 గ్రామ పంచాయతీలలో జరుగుతాయన్నారు.

మున్సిపల్ టీపీఓగా శారద


కమిషనర్ పి.జగన్నాథ్‌ను కలిసిన టీపీఓ శారద

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ టౌన్‌ప్లానింగ్ అధికారిగా శారద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో టౌన్‌ప్లానింగ్ 2 సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్‌ను కలిశారు.

మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

చెన్నూరు : స్థానిక సరస్వతినగర్‌లో నివాసముంటున్న చింతల రాజ ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద రూ.10 వేలు అతని కుటుంబానికి శుక్రవారం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మాదిగ సోదరులు కురుక్షేత్రానికి సిద్ధం కావాలి

పులివెందుల టౌన్ : డిసెంబర్ 7, 8వ తేదీలలో జరిగే కురుక్షేత్ర మహా సంగ్రామానికి మాదిగ సోదరులు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు దండు వీరయ్య మాదిగ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లు 2004 నుంచి పార్లమెంటులో జాప్యం జరుగుతోందని.. ఉమ్మడి ఏపీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహర కమిషన్ నియమించిందని.. 2008లో కమిషన్ నివేదిక కేంద్రానికి సమర్పించిందని.. ఆయన అకాల మరణంతో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర విభజనకు ప్రాధాన్యతను ఇచ్చి వర్గీకరణ బిల్లును పక్కన పెట్టడం జరిగిందన్నారు.నేడు విశ్వరూప మహాసభకు వస్తు న్న పీఎం నరేంద్రమోదీ మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.

30న చలో విజయవాడ

కమలాపురం : ఈనెల 30వ తేదీన నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక క్రాస్ రోడ్డు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చలో విజయవాడ గోడ పత్రాలను జిల్లా అధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రాయుడుతో కలసి విడుదల చేశారు.

నాటకాలు ఆపు బాబు.. జగనన్నే మా నమ్మకం


కమలాపురం : పొడదుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


ఎర్రగుంట్ల : మాలెపాడులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

కమలాపురం : నాటకాలు ఆపు బాబు.. జగనన్నే మా నమ్మకం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డితో పాటు పొడదుర్తి, లేటపల్లె గ్రామాల ప్రజలు ముక్త కంఠంతో నినదించారు. శుక్రవారం పొడదుర్తి, లేటపల్లె గ్రామాలలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన ఆవిష్కరించి అనంతరం ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఎగురవేశారు. లేటపల్లె సచివాలయం పరిధిలో రూ. 18 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. అలాగే రూ.2.36 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. మరిన్ని పనులు చేయాల్సి ఉందని, వాటిని కూడా పూర్తి చేసి మీ గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు వంశీనాథ్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ, మండల కన్వీనర్లు పాకా సురేష్, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. పొడదుర్తి గ్రామంలో స్మశానానికి ప్రహరీ నిర్మించాలని గ్రామానికి చెందిన ముస్లింలు కోరడంతో తన సొంత నిధులతో ప్రహరిని నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

జగన్ రాకతోనే సంక్షేమ పథకాల వెల్లువ

పులివెందుల టౌన్ : రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమ పథకాలు వెల్లువలా అమలవుతున్నాయని.. ప్రతి ఒక్కరికి అందుతున్నాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మైత్రి లేఅవుట్‌లోని ప్రశాంతినగర్ సచివాలయం వద్ద ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే× కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంక్షేమ పథకాల శిలపలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఈద్గా సమీపంలో సర్కిల్ వద్ద మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించి బైపాస్ రోడ్డు, వైఎస్ పాల్‌రెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అమలు అవుతున్న తీరును వివరిస్తూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను, పథకాల అమలును వివరించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కమలమ్మ, కోడిరమణ, లక్ష్మీ భార్గవి, మాజీ కౌన్సిలర్ అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నేరవేర్చారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మహిళలు, రైతులు, బడుగులను ముంచారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మండల ఉపాధ్యాక్షుడు పొన్నా శ్రీను, గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ, ఎంపీడీఓ రంతుల్లయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి మేకల వీరభాస్కర్‌రెడ్డి, నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని పాయసంపల్లె సచివాలయంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సర్వరాయ ప్రాజెక్టు నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా పాయసంపల్లె, అలిదెన చెరువులను నెల రోజుల్లో నింపుతామన్నారు. రూ.220 కోట్లతో ప్రాజెక్టుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మైనింగ్, సివిల్ సప్లై డైరెక్టర్లు వీరప్రతాప్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్పంచు సరోజినీదేవి, ఎంపీటీసీ రామాంజనేయుల్‌రెడ్డి, పరిశీలకుడు రాజుపాలెంజగన్‌రెడ్డి, మాజీ సర్పంచు శేఖర్‌రెడ్డి, మండల రైతు సంఘం నాయకుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీల కతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం బుడ్డయ్యపాలెం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం జగనన్నే మళ్లీ ఎందుకు కావాలి అనే విషయాలను, ప్రతి కుటుంబానికి చేసిన మేలును ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని కొప్పోలు గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొప్పోలు సచివాలయ పరిధిలోని ప్రజలకు ఈ నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 14 కోట్ల 68 లక్షల రూపాయలను అందజేశారన్నారు. ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ పుత్తా శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఏపీ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పాక సురేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని పాతసంగటిపల్లె సచివాలయంలో శుక్రవారం ఏపీకి సీఎం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డు, మానమ్మకం నువ్వే జగనన్న జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ సుజాత, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 3వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధి పొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, వార్డు సభ్యుడు మోహన్‌పవార్, సచివాలయ కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని కే.ఎర్రగుడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. నిరంతరం ప్రజాక్షేమం కోరుకుంటూ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ ఆర్థిక లబ్ధి చేకూరుస్తున్న వ్యక్తి కనుకనే ఏపీకి మళ్లీ జగనన్న కావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాదరావు, డ్వీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎర్రగుడి, రాజుపల్లె సర్పంచులు హరిశేఖర్‌నాయుడు, వీరాదేవి, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, సచివాలయ కన్వీనర్ రామాంజులరెడ్డి, యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, నేతలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 3వ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


పులివెందులలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


సింహాద్రిపురంలో జెండాను ఎగురవేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి


కొప్పోలులో జెండాను ఆవిష్కరిస్తున్న అబ్బిరెడ్డి వీరారెడ్డి


పెండ్లిమర్రి : లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాలుష్యం లేకుండా పండుగను జరుపుకోవాలి


పులివెందుల : ర్యాలీలో పాల్గొన్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : శబ్ద, వాయు కాలుష్యం లేకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం స్వచ్ఛ దీవాలి – శుభ దీవాళి కార్యక్రమంలో భాగంగా ప్రశాంతినగర్ సచివాలయం వద్ద నుంచి కాలుష్య నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ రోజున గ్రీన్ కాకర్స్ వాడాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడాలని, క్లీన్ అండ్ గ్రీన్‌గా దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కమలమ్మ, కోడి రమణ, పార్నపల్లె కిశోర్, లక్ష్మీభార్గవి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, స్థానికులు, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టితో చేసిన ప్రమిదలను సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి, శానటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలూరులో..

వల్లూరు: దీపావళిని శబ్ద, వాయు కాలుష్యాలతో కాకుండా దీపాల వెలుగులతో జరుపుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని కడప పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్ తెలిపారు. వల్లూరులో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీన్ దీపావళి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాజాత బృంద సభ్యులు బాణా సంచా మోతల వలన కలిగే కాలుష్యాన్ని గురించి, నష్టాలను గురించి వివరించారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అనీల్‌కుమార్‌రెడ్డి, కళాజాత బృంద సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు పంట నమోదు పత్రాల అందజేత


రైతులకు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న ఏఓ రమేష్


లింగాల : మండలంలోని మురారిచింతల, ఇప్పట్ల ఆర్బీకేల్లో ఖరీఫ్ 2023 సీజన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట నమోదు ధృవీకరణ పత్రాలను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ధృవీకరణ పత్రాలు వారి ఆర్బీకేల్లో సిబ్బంది నుంచి పొందాలన్నారు. ఈ పత్రాలు పొందిన రైతులు రుణాలు, విత్తనాలు, ఎరువులు పొందుటకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్


ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఇడుపులపాయకు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి కలిశారు. మండలంలోని బుసిరెడ్డిపల్లె గ్రామం నూతన పంచాయతీగా ఏర్పడిందని గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. బుసిరెడ్డిపల్లె గ్రామ ప్రజలు పనుల నిమిత్తం సచివాలయానికి వెళ్లాలంటే 5 కిలోమీటర్లు వెళ్ల వలసి వస్తోందని ప్రత్యేక సచివాలయం ఏర్పాటు చేయాలని ఆయనను కోరినట్లు తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

శరవేగంగా ఆదిత్య బిర్లా పరిశ్రమ నిర్మాణ పనులు


వేగంగా జరుగుతున్న ఆదిత్య బిర్లా పరిశ్రమ నిర్మాణ పనులు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల ప్రాంతంలో నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జెఎన్‌టీయూ కళాశాల సమీపంలో ఆదిత్య బిర్లా పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ పరిశ్రమలో సుమారు 2వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సుమారు రూ.8 ట్లతో ఆదిత్య బిర్లా పరిశ్రమ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయితే డిసెంబర్ 24వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించేందుకు సంబంధిత నిర్వాహకులు, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ముద్దనూరు రోడ్డులోని ఏపీ కార్ల్‌లో ఆదిత్య బిర్లా పరిశ్రమకు సంబంధించి ప్యాంట్లు, కోట్లు తయారు చేస్తూ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. సుమారు 500 మంది సిబ్బందిచే ఆదిత్య బిర్లా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనులు జరుగుతున్నాయి. ఆదిత్య బిర్లా పరిశ్రమలో పనిచేసే మహిళలకు రూ.8వేల నుంచి రూ. 25వేల వరకు వేతనాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మైనార్టీల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం


మాట్లాడుతున్న ఉత్తమారెడ్డి

కమలాపురం : ముస్లిం మైనార్టీల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్‌సాదిక్ తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు షాదీఖానాలు మంజూరు కావడంతో శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు హర్షం వ్యక్తం చేసి మాట్లాడారు. మండలంలోని కోగటం, సీకేదిన్నె, చెన్నూరు, పెండ్లిమర్రి మండలాల్లో ఒక్కో షాదిఖాన మంజూరు అయ్యాయన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి షాదిఖానాలను మంజూరు చేయించారన్నారు. ఇప్పటికే కమలాపురం పట్టణంలోని షాదిఖానపై రూ.16 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మించారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ చేశారని గుర్తు చేశారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి మసీదుల్లో పని చేసే మౌజన్, పేష్ ఇమాంలకు నెలసరి జీతాలు అందిస్తున్నారన్నారు. అలాగే అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా ముస్లిం అభ్యున్నతికి పాటు పడుతున్న ఏకైక సీఎం జగనన్న అన్నారు. నియోజకవర్గానికి నాలుగు షాదిఖానాలు మంజూరు చేసిన సీఎం జగనన్నకు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ పుల్లారెడ్డి మాట్లాడుతూ ముస్లిం జనాభా ఎక్కువ ఉన్న పెద్దచెప్పలి లేదా చిన్నచెప్పలిలో మరో షాదిఖానా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు

పెండ్లిమర్రి : నందిమండలం గ్రామంలో నూతనంగా షాదీఖానా నిర్మాణానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, మైనార్టీ నాయకులు జమాల్ వలి, మౌలాలిలు కృతజ్ఞతలు తెలిపారు. నందిమండలం గ్రామంలో ముస్లీం సోదరులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున షాదీఖానా లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డికి విన్నవించగా ఎమ్మెల్యే స్పందించి సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు. కృషిచేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ONE SITTING : 10th, 12th, B.A., B.Com, B.Sc., PG, B.Ed., Engineering, Pharmacy, Nursing, Agri, VET. From Recog. Universities (For Discont. /Drop out) Exam in Nov/Dec. WES / IQAS / EMBASSY Attestation will be done Cont: ✆ : 73383 76874 [R-142]

■ మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్‌లలో All UG/PG/ B.Tech/ M.Tech/ LLB/Ph.D/ B.Ed/ M.Ed/ B.Sc నర్సింగ్ కోర్సులలో అడ్మిషన్స్ జరుగుతున్నవి. సంప్ర: M.K. Reddy 9963543378 [H-788207]

REAL ESTATE

LAND FOR SALE

■ హైదరాబాద్ – విజయవాడ హైవే రామోజీ ఫిల్మ్‌సిటి దగ్గర R1 జోన్‌లో గల 100 ఎకరములు వెంచర్ ల్యాండ్ అమ్మబడును. Qly జెన్యూన్ బయ్యర్స్, సంప్ర: 7702595564. [C-777412]

SERVICE

■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్, సెల్: 8437924006. [W-1220945]

CHANGE OF NAME

■ I, SHAIK KHADAR BASHA S/o. SHAIK JAMAL VALLI, R/o. 15/763, Zinna Road, Proddatur, Kadapa Dist., A.P. NOW I CHANGE MY NAME AS SHAIK AZAM S/o. SHAIK ALLABAKASH. [C-777365]

■ I, Habib Muna Khader Shaik (Old Name) in my Wife Adhar D.No. 5/391, Ravindra Nagar, Kadapa City, YSR Dist, AP. Change my Name as HAJERA SHAIK W/o. HABIB MUNA KHADER (NEW NAME) [S-1032]

■ I, Shaik Azamathulla Basha S/o Shaik Ehasanulla resident of 38/113-4-2, K.R.Puram, Madanapalli Road, Rayachoty, Annamaiah Dist, A.P., my name is Shaik Azamathulla (Old Name) herein after Shaik Azamathulla Basha (New Name) affidavit Dt. 09.11.2023 [T-1258751]

WANTED

■ మహిళా వర్కర్ కావలెను. కడప నగరంలో లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు హాస్టల్ మహిళ వర్కర్ కావలెను. భోజనం,వసతి కల్పించబడును. సంప్రదించడండి: 8919810825 [C-777361]

■ కడప శంకరాపురం TVS షోరూం నందు పనిచేయుటకు Telecallers (F) కావలెను. అర్హత: Inter/ Degree, ఆకర్షణీయమైన జీతం కలదు. 7799994716, 7799994718. [C-1263381]

■ వర్క్ ఫ్రం హోమ్ మీ ఇంటి వద్దనే ఉంటూ మా కంపెనీ Publicity & Development చేయుటకు employees కావలెను. సంప్ర : 7799444476. [C-777411]

■ JOB VACANCY: MAX PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039. [T-764177]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926 [G-1143847]

■ Executives Required at TRAVEL MANIAC for Kadapa location with salary based on performance at the interview. +91 99668 68181, travelmaniac.kadapa@gmail.com, WWW.TRAVELMANIAC.IN. [C-1263393]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409